## జీనోమ్‌వ్యాలీ మరింత శక్తివంతమైనదిగా విస్తరణ

-యూరోఫిన్స్ బయోఫార్మా సర్వీసెస్ క్యాంపస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్
-యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు -బయో ఫార్మాకు హైదరాబాద్ కేంద్ర బిందువు



మేడ్చల్ జిల్లా లాల్‌గడిమలక్‌పేట్ రెవెన్యూ పరిధిలోని జీనోమ్‌వ్యాలీలో యూరోఫిన్స్ బయోఫార్మా సర్వీసెస్ క్యాంపస్ సెంటర్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కెటిఆర్, పాల్గొన్న యురోఫిన్స్ ఆర్‌డి నీరజ్‌గార్గ్, ఎడి రాజీవ్‌మాలిక్, తెలంగాణ పరిశ్రమల ఎండి ఈవి నర్సింహ్మారెడ్డి, ఫార్మా డైరక్టర్ శక్తి ఎం.నాగప్పన్, తదితరులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) సెప్టెంబరు 21, ప్రభాతవార్త**
జీనోమ్‌వ్యాలీ రోజురోజుకు మరింత శక్తివంతమైనదిగ విస్తరిస్తుందని, యూరోఫిన్స్ బయోఫార్మా సర్వీసెస్ క్యాంపస్ సెంటర్ ప్రారంభంతో యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు దక్కనున్నట్లు, బయోఫార్మాలో హైదరాబాద్ కేంద్ర బిందువుగా మారుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కె.టి.రామారావు పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ రెవెన్యూ పరిధిలో గల జీనమ్‌వ్యాలీ ప్రాంతంలో (బెల్జియంలో ప్రధాన కార్యాలయం గల) యూరోఫిన్స్ బయోఫార్మా సర్వీసెస్ క్యాంపస్ సెంటర్‌ను మంత్రి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కెటి రామారావు మాట్లాడుతూ జీనోమ్‌వ్యాలీ మరింత శక్తివంతమైనదిగా విస్తరిస్తూ ఉందన్నారు. శక్తివంతమైన ఆర్‌అండ్‌డి పర్యావరణ వ్యవస్థకు మరొకటిగా చేరుతున్నందుకు సంతోషిస్తున్నానని అన్నారు. యూరోఫిన్స్ వృద్ధి ప్రణాళికలో భాగంగ పెట్టుబడి పెడుతుందని ఆయన వివరించారు. ఈ క్యాంపస్ నుంచి ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జీనోమ్‌వ్యాలీని ఏర్పాటు చేయటం మా విజన్లో భాగమన్నారు. ఇన్నోవేషన్ కోసం గ్లోబల్ వ్యాలీ ఆఫ్ గ్రోత్‌ను స్థాపించటం జరిగిందని ఆయన తెలిపారు. యురోఫిన్స్ బయోఫార్మా సర్వీసెస్ క్యాంపస్ సెంటర్ ప్రారంభంతో ఈ ప్రయాణం మరో మైలు రాయిని సూచిస్తుందని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. బయో ఫార్మాలో హైదరాబాద్ కేంద్రంగ మారుతుందన్నారు. ఎంతో మంది శాస్త్రవేత్తలు, నిపుణులతో ఉండి ప్రయోగాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. దేశంలోనే బెంగుళూరును మించి హైదరాబాద్ జీనోమ్‌వ్యాలీ బయోఫార్మాలో పలు మార్పులు తెస్తుందన్నారు. యురోఫిన్స్ రీజినల్ డైరక్టర్ నీరజ్‌గార్గ్ మాట్లాడుతూ యూరోఫిన్స్ బయోఫార్మ సర్వీసెస్ క్యాంపస్ భారత్‌లో రెండో ఫార్మా అన్నారు. హైదరాబాద్ క్యాంపస్‌లో 15ఎకరాల స్థలంలో ప్రయోగశాల కార్యాలయం ఉందన్నారు. జీనోమ్‌వ్యాలీలోని ఈ క్యాంపస్ ప్రపంచ ఔషద్ కంపెనీలకు డిస్కవరీ, కెమిస్ట్రీ, డిస్కవరీ బయోలజీ, సేఫ్టీ టెక్నాలజీ, బయో అనలిటికల్ సర్వీసెస్, ఫార్మలేషన్ డవలప్‌మెంట్ సేవలను అందిస్తుందని అన్నారు. జీనోమ్‌వ్యాలీ గ్లోబల్ ఇండియన్ ఫార్మాసూటికల్స్‌లో ఇండస్ట్రీలీడర్ల కోసం పనిచేస్తున్న దాదాపు 25వేల మంది నిపుణులతో కూడిన శాస్త్రీయ వర్క్‌ఫోర్స్‌తో 200కంటే ఎక్కువగ కంపెనీలకు నిలయంగ ఉంటుందన్నారు. యురోఫిన్స్ అడ్వీన్స్ చేసిన ఈపెట్టుబడి డ్రగ్స్ ఆవిష్కరణకు ప్రపంచ స్థాయి నగరంగ హైదరాబాద్‌ను మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూరోఫిన్స్ అడ్వీనస్ డైరక్టర్ రాజీవ్ మాలిక్, తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పోరేషన్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఈవి నర్సింహ్మారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ అండ్ ఫార్మా డైరక్టర్ శక్తి ఎం.నాగప్పన్, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## అదుపుతప్పి కారు బోల్తా



**ధారూర్ సెప్టెంబర్21, ప్రభాతవార్త :**
అదుపు తప్పి కారు బోల్తా పడ్డ సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ వైపు నుండి తాండూర్ వైపు వెళ్తుండగా మండల పరిధిలోని రాంపూర్ గేట్ వద్ద కారు (ఎపి 10 బిఎఫ్ 9961) బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. క్షేత్రగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# సీఎం కెసిఆర్‌ను వచ్చే ఎన్నికల్లో దీవించాలి

-డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ -ప్రతాప సింగారంలో అంబర్‌పేట్, ఎల్‌బి నగర్ నియోజకవర్గ ప్రజలకు వెయ్యి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన సీఎం కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో దీవించాలని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో నిర్మించిన దాదాపు వెయ్యి డబుల్ బెడ్రూం ఇండ్లను గురువారం డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా లబ్దిదారులకు ఇంటి డ్యాకుమేంటేషన్ పత్రాలను పంపిణీ చేశారు. నగరంలోని అంబర్‌పేట్ నియోజకవర్గ ప్రజలకు 500 ఇండ్లు, ఎల్‌బీ. నగర్ నియోజక వర్గ ప్రజలకు 500 ఇండ్లను పంపిణీ చేశారు. అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులు హాజరైన ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు అన్ని వసతులతో ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. దాదాపు వెయ్యి మందికి డబుల్ బెడ్రూం ఇండ్లను అందజేస్తున్నామని లబ్దిదారుల కండ్లల్లో ఆనందం చెప్పలేనిదని అన్నారు. పేద ప్రజల కొరకు తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. దళిత బంధు, బీసీ బంధు, రైతు బంధుతో పాటు పలు పథకాలు ప్రవేశపెట్టి నేరుగా లబ్దిదారులకే అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. తెలంగాణలో ఇంటింటికి సాగునీరు, తాగునీటితో పాటు 24 గంటల విద్యుత్తును అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. తెలంగాణ ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి ఎన్నుకోవడానికి లబ్దిదారులంతా బీఆర్‌ఎస్‌కే మద్దతు పలుకాలని కోరారు. గ్రామ సర్పంచ్ వంగూరి శివశంకర్ విజ్ఞప్తి మేరకు స్థానిక నియోజకవర్గ ప్రజలకు పది శాతం ఇండ్లను కేటాయిస్తామని అందులో సందేహం అక్కర్లేదని అన్నారు.

**స్థానిక బీద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు**


లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.

**కేటాయించాలని సర్పంచ్ వినతి**
ప్రతాప సింగారంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లల్లో స్థానిక ప్రజలకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రతాప సింగారం గ్రామానికి చెందిన స్థలంలో ఇల్లు నిర్మించారని ఇక్కడ బీద ప్రజలున్నారని ఇక్కడి వారికి పది శాతం ఇండ్లను కేటాయించాలని కోరారు. జిహెచ్ ఎంసీ అధికారులు ఇక్కడి భూమిలో కాటమయ్య గుడి నిర్మాణ పనులు అడ్డుకుంటున్నారని గుడి నిర్మాణానికి అనుమతి ఇచ్చే విధంగా డిప్యూటీ స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్‌తో పాటు అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, జీఎస్ఎంసీ అధికారులు, స్థానిక తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ నేతలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు**
డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభోత్సవానికి బీజేపీ నేతలు అడుతగులుతారని పోలీసులు ముందస్తుగానే ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డితో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావుతో పాటు నాయకులు బస్వరాజ్ గౌడ్, రావుల శ్రీకాంత్ తదితరులను అరెస్టు చేసి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ తరలించారు.

**మంత్రి మల్లారెడ్డికి స్థానిక ప్రజలకు ఇండ్లు ఇచ్చే దమ్ము ధైర్యం లేదు: ఎంపీపీ**
స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయినటువంటి మల్లారెడ్డి స్థానిక ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు. స్థానిక ప్రజలు ఎందరో అర్హులు ఉన్నా ఇవ్వడం లేదని ఇక్కడ నిర్మించిన ఇండ్లను నగరవాసులకు ఇవ్వడం ఎంతవరకు సమంసజమని ప్రశ్నించారు. మేడ్చల్ నియోజకవర్గంలో అర్హులైన పేదలు లేరనుకుంటున్నావా ఇక్కడి పేదలను విస్మరించిన మంత్రికి రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెబుతారని అన్నారు.

## రాబోయే ఎన్నికల్లో ప్రతి పోలీసు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

**వికారాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రతి పోలీసు అప్రమత్తంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమం, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రతలు, సమస్యాత్మక గ్రామాలలో చేయాల్సిన విధులు, రూట్ అధికారులు చేయాల్సిన విధులు, వల్లబులిటీ మ్యాపింగ్, పోలీస్ స్టేషన్, పోలింగ్ బూత్ మొదలగు విషయాల పట్ల శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, త్వరలో అసంబ్లీ ఎన్నికలు రాబోతుండటంతో జిల్లాలోని ప్రతి ఒక్క పోలీస్ అధికారి అప్రమత్తంగా ఉండాలని, వారి పోలీస్ స్టేషన్ ల యొక్క శాంతి భద్రతలకు సంబందించిన పరిస్థితిలపైనా ప్రత్యేక అవగాహన ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లలో సమస్యాత్మక గ్రామాలు, పట్టణాల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీ షీటర్స్, పాత నేరస్తులపైనా ప్రత్యేక నిఘా ఏర్పాటు ఉంచాల్సిన అవసరం అ ఎకున్నచో రెవె న్యూ అధికారుల ముందు బండోవర్ చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువండి పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ లొకేషన్స్, ఎన్ని రూట్స్ ఉన్నాయి, సమస్యాత్మక గ్రామాలు మొదలగు వాటి ఒక్క సమాచారం ప్రతి ఒక్కరూ తెల్సుకోని ఉండాలని ఎస్పి తెలిపారు. గత ఎన్నికలలో అయిన కేసుల వివరాలను, అలజడుల గురించి పోలీస్ స్టేషన్ ల వారీగా అధికారులతో ఆయన చర్చించారు. అకస్మాత్తుగా ఏదైనా సమస్య ఎదురైతే ఏ విధమైనా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రతలు, భాద్యతల గురించి ఎస్పీ పోలీస్ అధికారులకు తగే సూచనలు సలహాలు చేశారు. నమోదు చేసిన కేసులు, పాత కేసుల యొక్క వివరాలు ఎస్పీ పోలీసు అధికారులకు అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించి ఎలాంటి ఫైల్ లు పెండింగ్ లో ఉంచవద్దని, ఎప్పటికప్పుడే అప్డేట్ చేసుకోవాలని, ఆన్లైన్ నందు ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో పెట్టవద్దు అని తెలిపారు. పెండింగ్ లో ఉన్నటువంటి పాత ఫైల్స్ వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హైదరాబాద్ కమిషనరేట్ కు బదిలీ పై వెళ్ళిన డీఎస్‌బీ సీఐ శ్రీనివాస్‌రావు ను ఘనంగా సన్మానించడం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి శ్రీనివాస్‌రావు, డిటిసి అదనపు ఎస్పి మురళీధర్, వికారాబాద్ డిఎస్పి నర్సిములు, పరిగి డీఎస్పీ కరుణసాగర్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధనవంతుల ఇళ్ల తరహాలో జీహెచ్‌ఎంసీలో డబుల్ బెడ్ రూం ఇండ్లు

- మంత్రి మహేందర్‌రెడ్డి
- ఎవరికీ కేటాయించిన ఇండ్లలో వారే ఉండాలి

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :**
ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో సంతోషం చూసేందుకు సీఎం కేసీఆర్ వారి సొంతింటి కలలను నిజం చేస్తూ జీహెచ్‌ఎంసీ పరిధిలో 10 వేల కోట్లతో లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇస్తున్నారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం హట్టిగూడలో 432 మంది ఇళ్లులేని నిరుపేదలకు 2వ విడత డబుల్ బెడ్ రూం ఇండలను మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే కిషన్ రెడ్డి, పెద్దంబర్‌పేట మున్సిపల్ ఛైర్ పర్సన్ స్వప్న తదితరులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ మీ ఇంట్లో మీరే ఉండండి అని లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్లలో తామే ఉండాలని, ఇతరులకు ఇవ్వరాదని, అమ్మరాదని సూచించారు.. అభివృద్ధిలో భారతదేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని వ్యాఖ్యనించారు. గతంలో ఎప్పుడు లేనివిధంగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని నిరుపేదలకు ధనవంతుల ఇళ్ల తరహాలో రూ.10 వేల కోట్లతో లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లను సీఎం కేసీఆర్ నిర్మించి ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగా తొలి విడత 11,700కి అందివ్వగా 2వ విడతలో 13,200 ఇళ్లను 9 ప్రాంతాల్లో ఇప్పటి వరకు 23,300 ఇళ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిసర రంగారెడ్డి జిల్లా పరిధిలో 23,260 ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో 9872, మహేశ్వరం నియోజకవర్గంలో 9892 రాజేంద్రనగర్‌లో 696, ఎల్బీనగర్‌లో 944, చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లిలో 1512, శేరిలింగంపల్లిలో 344 ఇళ్లను నిర్మించి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్లు, బ్రిడ్జీలు తదితర మౌళిక సదుపాయలను లక్షల కోట్ల నిధులతో కల్పిస్తున్నారని మహేందర్‌రెడ్డి అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్ రెడ్డి

## మక్తమాధారంలో విద్యార్థుల ఆందోళన

-రూట్ బస్సులను మీటింగ్ పంపితే విద్యార్థులు పాఠశాలకు ఎలా వెళ్లాలి : ఆచారి


విద్యార్థులతో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**కడ్తాల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామం నుంచి నిత్యం 200లకు పైగా విద్యార్థులు కడ్తాల్ పట్టణానికి పాఠశాలలు, కళాశాలలకు వెళ్తుంటారు. మహేశ్వరం డిపో అధికారులు రూట్ బస్సు ను రద్దుచేసి మీటింగ్‌లకు పంపుతున్నారు. దీంతో గురువారం బస్సు రాకపోవడంతో విద్యార్థులు మక్తమాధారం గ్రామంలో రహదారిపై విద్యార్థులు బైఠాయించి ఆందోళనకు దిగారు. డిపో అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళన తెలుసుకున్న జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి విద్యార్థుల ధర్నాలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, గ్రామీణ ప్రాంత బస్సులు రద్దు చేసి అధికార పార్టీ సభలకు, సమావేశాలకు ఆర్టీసి బస్సులు తీసుకుపోవడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులకు పాఠశాల సమయాల్లో బస్సులు నడపాలని ఆచారి డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి నాయకులు యాదగిరి, మహేష్, సాయిలాల్, జంగం వెంకటేష్, బ్రహ్మచారి, బాల్‌రాజ్, శంకర్‌గౌడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### కేశ్వాపూర్‌లో రిసార్టుపై దాడులు

-12మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు
-లక్షా65వేల రూపాయలు, 12సెల్‌ఫోన్లు స్వాధీనం

**శామీర్‌పేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** కేశ్వాపూర్‌లోని లోటస్ రిసార్ట్‌లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి 12మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరి నుంచి 1,65,000రూపాయలు నగదు, 12సెల్‌ఫోన్లు, 4సెట్ల పేకాటకార్డ్సును స్వాధీనం చేసుకున్నట్లు శామీర్‌పేట పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్‌లోని లోటస్ రిసార్టులో కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందగ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు శామీర్‌పేట పోలీసులు లోటస్ రిసార్టులో పేకాట ఆడుతున్నవారిని రెండ్‌హ్యాండ్‌గ పట్టుకున్నట్లు, కొందరు పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేశారని, వెంటనే పోలీసు సిబ్బంది ఆ వ్యక్తులందరిని 12మందిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడిన వారి లో వి.జీవన్, ఎన్.సాహెబ్, జి.అంజనేయులు, డి.భాస్కర్, కె.చంద్రారెడ్డి, ఎం.చంద్రయ్య, వి.నరేందర్, ఎస్.మాధవరెడ్డి, ఎ.యాదగిరి, జి.నాగేశ, ఎ. శేఖర్, బి.సతీష్‌లు ఉన్నట్లు, వీరి నుంచి లక్షా65వేల రూపాయల నగదు, 12సెల్‌ఫోన్లు, 4ప్లేకార్డ్సు సెట్స్ ఇద్దరు పంచుల సమక్షంలో వాటిని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గణపయ్యకు పూజలు చేసిన కలెక్టర్


గణపయ్య పూజల్లో కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారులు

**వికారాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
గణేష్ ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణనాథునికి గురువారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యానాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగు రోజులుగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పూజలు నిర్వహించడంతో పాటు కలెక్టరేట్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఐదు రోజులుగా పూజల పాటు గణనాథుడు పూజలందుకుని శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని కుంట చెరువులో నిమజ్జన కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. నిమజ్జనోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సిబ్బందికి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవాల సమన్వయ కర్త, డిటిడబ్ల్యూఓ కోటాజి తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిపిఓ తరుణ్‌కుమార్, డివైఎస్ఓ హ నుమంతరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు, పంచాయతి రాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ ఏవో అమరేందర్ కృష్ణ, పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### సమ్మెపోటుతో...నిలిచిపోయిన పారిశుధ్య పనులు

**ఆమనగల్లు, సెప్టెంబర్21, ప్రభాతవార్త:**


సమ్మె చేస్తున్న మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బందితో మాట్లాడుతున్న పోలీసులు

ఆమనగల్లు మున్సిపాలిటీలో గురువారం పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆగిపోయా యి. తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ కార్మికుల సంఘం పిలుపు మేరకు ఆమనగల్లు మున్సిపాలిటీ కార్మిక సం ఘం సమ్మెబాట పట్టింది. మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట కార్మికులు భైఠాయించి సమ్మె చేశారు. పారిశుద్ధ్య కార్మికులతోపాటు కార్యాలయ తాత్కాలిక సిబ్బంది విధులకు గైర్హాజరై సమ్మెలో కూర్చున్నారు. కాగా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులను పోలీసులు ఇక్కడ చేయకూడదని వారించడంతో నిరసనకారులు ర్యాలీగా హైదరాబాద్-శ్రీశైలం రహదారి సమీపంలో సమ్మె చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులు సమ్మెబాట పట్టడంతో పట్టణంలోని ప్రధాన వీధులు చెత్తచెదారంతో దర్శనం ఇచ్చాయి. కొన్ని చోట్ల వ్యర్థాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ, శర్ఫోద్దిన్, నర్సోజీ, ఒగ్గు రవి, జంతుక విజయ్, హంసమ్మ, కొమ్ము యాదమ్మ, సాయిరాం, రాములు ఉన్నారు.

# మహేశ్వరం గేటు వద్ద ఎమ్మార్పీఎస్ ధర్నా


రోడ్డుపై ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**మహేశ్వరం, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రమైన మహేశ్వరం గేటు వద్ద శ్రీశైలం రహదారిపై నలుమూలల ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం దిగ్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ అంశం తెల్చడం లేదని వారు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి దున్నపోతు మీద వాన కురిసన విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక త్రిపుల్ తలాక్ బిల్లు పెట్టింది, జీఎస్టీ బిల్లు పెట్టింది. కార్మిర్ సమస్య 370 ఆర్టికల్ మహిళా బిల్లు ఎలాంటి హామీలేని బిల్లులను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని, మాదిగ మాదిగ ఉపకులాల సంబంధించిన ఏబీసీడీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనైనా వర్గీకరణ బిల్లు పెట్టి మాదిగల రుణం తీర్చుకోవాలని బీజేపీ పార్టీని లేదంటే మాదిగల ప్రధాన శత్రువుగా బీజేపీ పార్టీ మిగిలిపోతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా జరిగే సమస్య ఎందుకు చేస్తలేరు మాదిగ మాదిగ ఉపకులాలు వర్గీకరణ బిల్లు పెట్టకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీని చావు దెబ్బ కొడతాం అని హెచ్చరించారు. ఈ యొక్క ధర్నా కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మెస్పీ జిల్లా నాయకులు రావుగల బాబు మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు బక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం నియోజకవర్గ ఇంఛార్జీ ఎర్ర నవీన్‌కుమార్ మాదిగ, రాష్ట్ర నాయకులు కట్టగల ప్రశాంత్ మాదిగ, మహేవ్వరం మండల గౌరవ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, నాయకులు ఎర్ర శ్రీధర్, యువసేన అధ్యక్షుడు జంగయ్య మాదిగ, అరవింద్, స్వామి, మోహన్, రామకృష్ణ, గంగారం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి :మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 21. ప్రభాతవార్త :** తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి పల్లె, పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని 13వ వార్డులో రూ.20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనె తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుందని, సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం ఆదర్శవంతంగా మారిందని అన్నారు. నేడు రాష్ట్రంలో కాని, మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడా చూసినా అభివృద్ధి పనులు జరుగుతూనె ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరమే మున్సిపాలిటీలు శరవేగంగా అభివృద్ధి చెందాయని చెప్పారు. అభివృద్ధిలో పాలకవర్గ సభ్యులు చేస్తున్న కృషి ప్రసంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, స్వామి యాదవ్, కౌడె మహేష్, కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రామస్వామి, మోహన్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

## రేపు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు,ఎంపికలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
ఈనెల 23న ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్, ఎంపికలు నిర్వ హించనున్నట్లు ఘట్‌కేసర్ జోనల్ కార్యదర్శి కె.శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. గురుకు ల్ మైదానంలో శనివారం ఉదయం 10 గంటలకు జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సం బంధించిన ఆధార్‌కార్డులు, బోనాఫైడ్‌లు, అర్హత ధృవపత్రాలను జోనల్ కార్యదర్శులు తీసుకురావా లని ఆయన సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ఉత్తమ ఆటతీరును ప్రదర్శించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేస్తామని శ్రీరాములు తెలిపారు.

## తడి, పొడి చెత్తపై అవగాహన


శ్రీరంగవరం గ్రామంలో తడి, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

**మేడ్చల్, సెప్టెంబర్ 21. ప్రభాతవార్త ః**
తడి, పొడి చెత్తను వేరు చేసి అందించి గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని శ్రీరంగవరం గ్రామ సర్పంచ్ విజయనందరెడ్డి అన్నాడు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో తడి, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను పరిసరాల్లో, ఆరు బయట వేయరాదని తెలిపాడు. ఇంట్లో తడి, పొడి చెత్తను వేరు వేరుగా చేసి గ్రామ పంచాయతీ వాహనాలకు అందించాలని కోరాడు. అదే విదంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ప్రకాష్, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు తీసుకోవాలి


రావల్‌కోల్ గ్రామంలో పోషకాహారంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం

**మేడ్చల్, సెప్టెంబర్ 21. ప్రభాతవార్త ః**
ఆరోగ్య జీవనం కొరకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మేడ్చల్ జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషకాహారంపై అవగాహన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య జీవనం కొనసాగించాలని అర్హులైన నిరుపేదలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేయబడుతున్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదే విదంగా విలువైన పోషకాలు గల చిరుధాన్యాలను ఉపయోగించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేష్, సర్పంచ్ మహేందర్, ఎంపిడిఓ పద్మావతి, మహిళా సాధికారత బృందం సభ్యులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### పిటిఎఫ్‌లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆందోళన


ఘట్‌కేసర్ సీయూపీఎస్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న పిటిఎఫ్‌లు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పిటిఎఫ్‌లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని గురువారం వారు ఆందోళన చేశారు. ఘట్‌కేసర్‌లోని కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాల ముందు పిటిఎఫ్‌లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గత 30 సంవత్సరాలుగా పార్ట్‌టైమ్‌స్వీపర్లుగా పనిచేస్తున్నామని వారు వాపోయారు. గత ఆరు నెలలుగా తమకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కుటుంబం గడవడం కష్టంగా మారిందని తెలిపారు. నెలకు ఇచ్చే 4 వేల రుపాయల వేతనంతో ఏళ్ల తరబడి పాఠశాలల్లో వెట్టిచాకిరి చేస్తున్నామని తమకు పెంగింగ్ వేతనాలు చెల్లించాలని పలుసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులకు మొరపెట్టుకున్నా ఎవరు కూడా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, డీఈఓలు స్పందించి తమ వేతనాలును విడుదల చేసి తమకు న్యాయం చేయాలని పిటిఎఫ్‌లు పెంటమ్మ, అంజమ్మ, మంజుల, అమృత, బాలమణిలు విజ్ఞప్తి చేశారు.

## నిధులు దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**-అభియోగాలున్న బిల్‌కలెక్టర్లను తొలగించాలని ఫిర్యాదు**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో జరిగిన నిధులు దుర్వినియోగం వ్యవహారంలో సంబంధం ఉన్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ గురువారం రాష్ట్ర పురపాలకశాఖ కమీషనర్ (సీడీఎంఏ) పమేలా సత్పతికి ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుంచి వివిధ పన్నుల రూపేణా ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బులు రూ.3.13 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు విచారణలో నిర్ధారణ అయినందున ఆకాలంలో విధులు నిర్వహించిన కమీషనర్లు, మేనేజర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనా పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నుంచి పనిచేస్తూ ఈఅక్రమ వ్యవహారంలో సంబంధం ఉన్న బిల్‌కలెక్టర్లపై పలు అభియోగాలు ఉన్నాయని ఆమె తెలిపారు. గతంలో నకిలీ రశీదులు సృష్టించి ప్రజల నుంచి పన్నుల వసూలైన డబ్బులను సొంతానికి వాడుకోవడంతో పాటు తప్పుడు ధృవపత్రాలు జారీ చేసిన బిల్‌కలెక్టర్లను అప్పటి డీపీఓ విధుల నుంచి తొలగించగా కోర్టును ఆశ్రయించి వారి తిరిగి విధుల్లో చేరారని పేర్కొన్నారు. వీరిపై గతంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బి) జాన్‌సాంసన్‌కు ఫిర్యాదు చేయగా విచారణ జరుపుతామని చెప్పారని, ఏలాంటి చర్యలు తీసుకోలేదని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిల్‌కలెక్టర్లకు మున్సిపల్ నుంచి పూర్తిగా తొలగించి కొత్త బిల్‌కలెక్టర్లను నియమించాలని చైర్‌పర్సన్ సీడీఎంఏకు వినతిపత్రం అందజేశారు.


పురపాలకశాఖ కమీషనర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేస్తున్న ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది రాము**


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది రాము

**ధారూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
మహిళలు మహిళా చట్టాలను అవగాహనా కలిగి ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి, తగిన న్యాయ సలహాల కోరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది పి.రాము అన్నారు. గురువారం ధారూరు మండలం అంపల్లి గ్రామంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జన సహాస్ ఎన్జీఓ ఆధ్వర్యంలో వివిధ చట్టాల పై ఏర్పాటుచేసిన న్యాయ అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్యఅతిధి గా హాజరై ప్రసంగించారు. భార్య, పిల్లలను పోషించే బాధ్యత భర్తదే అని, వారి బాగోగులు చూడకపోతే, భర్త నుండి పోషక భృతి పొందవచ్చునని అన్నారు. విడాకులు పొందిన మహిళలు భరణం పొందవచ్చునని, ఇంటిలోని వారు, మహిళలు, పిల్లలపై వేధింపులకు గురి చేస్తే, వారు భయపడవలసిన అవసరం లేదని, వారి రక్షణ కొరకు గృహ హింస నిషేధ చట్టం ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. ద్వి చక్ర వాహనాలు, ఆటో, కారు వున్నవారు తప్పని సరిగా వాటిని ఇన్సూరెన్స్ చేయించుకోవాలి అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని, వెహికల్ పేపర్స్ అన్ని అప్డేట్ గా వుంచుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వాహన ఇన్సురెన్స్ ఉంటే, గాయాలు అయినా వ్యక్తికి, ప్రమాదంలో మరణించిన వారికి ఇన్సూరెన్స్ కంపెనీ వారే పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక పెట్టుకోవాలని, లేనిచో ఫైన్ వేస్తారని తెలిపారు. క్రిమినల్ కేసులలో న్యాయవాదిని పెట్టుకోనే స్థోమత లేని వారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఉచితంగా, అర్హులైన వారికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాయ్యవాదిని ఏర్పాటు చేస్తారని తెలిపారు. మైనర్ వివాహాలు చట్టరీత్యా నేరం అని, మైనర్లకి వివాహం చేస్తే చట్ట ప్రకారం శిక్షకు గురవుతారని పేర్కొన్నారు. మైనర్ బాలికల రక్షణ కొరకు పీఓసీఎస్ఓ చట్టం వచ్చిందని తెలిపారు. అప్పు తీసుకొని ప్రామిస్సరీ నోట్ పై సంతకం చేసేట్టప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని, రూపాయలు ఎంత రాసారో చూసుకోని సంతకం చేయాలి అని అన్నారు. రైతులకు ఏవైనా న్యాయ సమస్యలు ఉంటే నకిలీ విత్తనాలు కొ ంగోలు చేసి మోసపోయి ఉంటే వారికీ తగిన న్యాయ సలహా ఇచ్చి తగిన న్యాయం కోసం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రయత్నం చేస్తుందని తెలిపారు. విత్తనాలు కొ ంగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకుంటే, తగిన న్యాయం చెయ్యటానికి వీలవుతుంది అని తెలిపారు. జన సహాస్, ఎన్జీఓ కార్యదర్శి ప్రకాష్ లేబర్ చట్టాలు, లేబర్ ఐడెంటిటీ కార్డు పొందే విధానం, ఈశ్రం కార్డు పొందే విధానం గురించి వివరించారు. ఈ న్యాయ అవగాహనా సదస్సులో న్యాయవాది రాజు తదితరులు పాల్గొన్నారు.

# దూర విద్య కోర్సులపై అవగాహన పెంచాలి


సమావేశంలో మాట్లాడుతున్న పిజిఆర్ఆర్‌సిడిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.బి రెడ్డి.

**- దూర విద్య గ్రామీణ యువతకు ఎంతో ప్రయోజనం**
**- పిజిఆర్ఆర్‌సిడిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.బి రెడ్డి**

**తాండూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: :**
దూర విద్యా కేంద్రాలలో అందిస్తున్న కోర్సులపై యువతకు, విద్యార్థులకు అవగాహన పెంచాలని ప్రొఫెసర్ జి.రాంరెడ్డి దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ జి.బి రెడ్డి అన్నారు. గురువారం తాండూరులోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న దూర విద్య కేంద్రాన్ని డైరెక్టర్ ప్రొఫెసర్ జి.బి రెడ్డి, జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ వి.బి నర్సింహ, ఎల్. అశోక్‌కుమార్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దూర విద్య ద్వార గ్రామీణ యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. 1977లో భారతదేశంలోనే ప్రప్రథమంగ దూరవిద్యను అందుబాటులోకి తీసుకువచ్చి లక్షల మంది విద్యార్థులను వివిధ రంగాలలో ఉత్తీర్ణులను చేసిందని గుర్తు చేశారు. ప్రొఫెసర్ జి.రాంరెడ్డి దూర విద్యా కేంద్రం విద్యారంగంలోనే ఎంతో పేరుగడించిందని తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజీసీ), దూర విద్యా అధికార సంస్థ(డిఈబి) నుండి సుమారు 72 కోర్సులకు అనుమతులు పొంది దేశంలోనే అత్యధిక దూర విద్యా కోర్సులను అందిస్తుందని వివరించారు. యుజీసీ ఆదేశాల ప్రకారం దూర విద్య ద్వార పొందే డిగ్రీలు రెగ్యూలర్ డిగ్రీలతో సమానమని తెలిపారు. కళాశాలలో ఒక కోర్సును రెగ్యూలర్‌గా చదువుతూ.. అదేసమయంలో దూర విద్య ద్వార మరో కోర్సును కూడా చదివేందుకు యూజీసీ, ఓయూలు అవకాశాలు కల్పించాయని వివరించారు. ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబిఏ, ఎంసీఏ లాంటి పీజీ కోర్సులతో పాటు బిఏ, బికాం, బిబిఏ లాంటి యూజీ కోర్సులు అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు, యోగాలో సర్టిఫికేట్ కోర్సులు అందింస్తుందని వివరించారు. అదేవిదంగా పీజీ కోర్సులలో ఈ ఏడాది సెమిస్టర్ విధానాన్ని అమలు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించే అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ డాటా సైన్స్, బయో ఇన్ఫర్మాటిక్స్, వైదిక జ్యోతిష్యం, ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ బోధన తదితర డిప్లొమా కోర్సులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ అవకాశాలను గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జూలై- సెప్టెంబరు 2023 విడతకు సంబంధించి ఈ నెల 30 వరకు ప్రవేశాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద్, అధ్యాపకులు రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ స్పీకర్ కార్యక్రమం..ఎంపిపి ముందస్తు అరెస్ట్

**-డబుల్‌బెడ్రూంఇళ్ల ప్రారంభోత్సవానికి వెళ్లకుండా అడ్డగింత**
**-అర్హులైన స్థానికులకే ఇళ్లు కేటాయించాలి: ఎంపిపి**


ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
డబుల్‌బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవానికి గురువారం శాసనసభ ఉపసభాపతి టి.పద్మారావు రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని ముందస్తు అరెస్ట్ చేశారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించి రెండో విడత లబ్దిదారులకు ఇళ్లను అప్పగించడానికి డిప్యూటీ స్పీకర్ పద్మారావు రాగా గతంలో ఎంపిపి నిరసన తెలిపిన నేపథ్యంలో తిరిగి గొడవ జరిగే అస్కారముందని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి ఆదేశాలతో ఎస్ఐ అశోక్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకొని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసీఆర్ నియంత, రాచరిక పాలనకు అక్రమ అరెస్టులు నిదర్శనమని ఎంపీపీ పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న తనను, బిజెపి నాయకులను మంత్రి మల్లారెడ్డి పోలీసులకు చెప్పి అరెస్టులు చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రోటోకాల్ ప్రకారం తాను డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవానికి వెళ్లాల్సి ఉండగా పోలీసులు తనను అడ్డుకొని పీఎస్‌కు తరలించడం తన హక్కులకు భంగం కల్గించారని ఆయన వాపోయారు. ప్రజాప్రతినిధిగా మండల పరిషత్ అధ్యక్షులుగా సేవలందిస్తున్న తనను పోలీసు యంత్రాంగం తరచూ అడ్డుకొని ప్రోటోకాల్ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాప్రతినిధ్య చట్టాన్ని ఉల్లఘిస్తున్నారని దీనిపై ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి కోర్టును ఆశ్రయిస్తామని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం ఆయనను పోలీసులు సొతపూచికత్తుపై పీఎస్ నుంచి విడుదల చేశారు.

## అక్కినేని నగదు పురస్కారాల ప్రదానోత్సవం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డుగ్రహీత, పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా డాక్టర్ అక్కినేని నగదు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గాన సభలో 22న నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి పురస్కారాలను అందిస్తారని, లలితాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో యువకళావాహిని అధినేత లంక లక్ష్మీనారాయణ, రామరాజు ఫౌండేషన్(గుంటూరు) చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ,గిడుగు రామమూర్తి ఫౌండేషన్ చైర్మన్ గిడుగు కాంతికృష్ణ, కళాపోషకులు ఎస్.రామసుబ్రహ్మణ్యం, ఆదర్శ ఫౌండేషన్ స్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ భోగరాజు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ పురస్కారాలను సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు (సాంస్కృతికరంగం), యు.సుబ్బరాయశర్మ(సినీరంగం), డాక్టర్ వనజా ఉదయ్(నృత్యం), డాక్టర్ రామానుజపురం శ్రీకాంత్(సంగీతం), జ్యోతిరాజ్ భీశెట్టి, టీవీ.యాంకర్ మాధురి తదితరులకు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణకంకణాన్ని వీణారాగ చంద్రిక, రామరాజు, లక్ష్మీశ్రీనివాస్(గుంటూరు) చే వీణాకచేరి ఉంటుందన్నారు. శేషబట్టార్ ఆరోహిశరణ్యచే కూచిపూడి నృత్యం ఉంటుందన్నారు.

### లక్ష్మీగణపతి ఆలయం నవరాత్రి సందర్భంగా భారీ లడ్డూ సమర్పణ

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో మాజీ చైర్మన్ బిఎన్.శ్రీనివాస్ యాదవ్ స్వామివారి భారీ లడ్డును సమర్పించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మా రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ధర్మకర్తలు రమణమూర్తి, అరుణశ్రీ, స్వరూప, రాజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామివారికి శాస్త్రోక్తంగా అన్నపూజ, హరిద్రా అలంకరణ కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది.

### పేదలకు సొంత ఇల్లు కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** పేదలకు సొంత ఇంటి కల సాకారం చేయటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. రెండవ విడత డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో భాగంగా గురువారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులను ఆయన ఎన్టీఆర్ స్టేడియం నుండి ప్రత్యేక బస్సులలో జవహర్ నగర్‌కు పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.

### విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌ను అందించనుంది

శామీర్‌పేట సెప్టెంబర్21,ప్రభాతవార్త : ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ మనాపౌ కి టి అవో ఇప్పుడు న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డులు 2023-24 కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రత్యేకమైన స్కాలర్‌షిప్ పథకం విద్యార్థులకు ప్రపంచ స్థాయి న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో చదువుకునేందుకు దేశం సమగ్ర,బహుళ సాంస్కృతిక సమాజాన్ని ఆస్వాదించేందుకు అవకాశాన్ని అందిస్తుంది.ఈ ఏడాది ప్రారంభంలో న్యూజిలాండ్ -ఇండియా ఎడ్యుకేషన్ వీక్ సందర్భంగా ఆవిష్కరించిన ఈ అవార్డులు న్యూజిలాండ్ డాలర్ 320,000విలువైన సమగ్ర ప్యాకేజిని కలిగి ఉన్నాయి. ఈ అవార్డులు న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో ఒకదానిలో అండర్ గ్రాడ్యుయేట్ మరియు లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ అర్హతలను పొందేందుకు విద్యాభ్యాసం చేసేందుకు ఉన్నత స్థాయిలో భారతీయ విద్యార్థులను ప్రోత్సహించేలా రూపొందించగా,ఇవన్నీ 2023 క్యూఎస్ ప్రపంచ ర్యాంకింగ్‌లలో టాప్ 500లో ఉన్నాయి.

## గణేష్ మండపాల వద్ద అన్నదానం

బేగంపేట సెప్టెంబరు 21,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలపై వినాయకుని ఆశీస్సులు ఉండాలిని ఎంసీఆర్ఎఫ్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి కోరుకున్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని గణేష్ మండపాలను మర్రి ఆదిత్యారెడ్డి సందర్శించి వినాయకునికి పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆదిత్యారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వహకులు ఆదిత్యాను ఘనంగా సత్కరించారు. పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదా లను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విఠల్, శైలేష్‌గౌడ్, రమణ, నజీర్(అడ్డూ), శంకర్‌గౌడ్, మనోజ్, శ్రీను పాల్గొన్నారు.

### వినియోగదారుల నమ్మకమే వ్యాపారాభివృద్ధి : ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త: వినియోగదారుల నమ్మకమే వ్యాపారాభివృద్ధికి మెట్టు అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్ డివిజన్ నేరేడ్‌మెట్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన బలగం రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం లో అభివృద్ధి సాధించాలంటే వినియోగదారుల నమ్మకమే బలమన్నారు. నాణ్యమైన రుచులను అందించినప్పుడే వినియోగదారులకు నమ్మకం పెరుగుతుందన్నారు. వ్యాపారాభివృద్ధిలో విజయం సాధించాలంటే తగిన అనుభవం తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి పాల్గొన్నారు.

### మొదటి దశ కార్యకలాపాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

శంషాబాద్ సెప్టెంబర్21,ప్రభాతవార్త : క్యాపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ కొత్తగా రీడెవలప్ చేసిన ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ (ఐటిపిహెచ్) మొదటి దశ కోసం కార్యకలాపాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.ఈ బిజినెస్ పార్క్‌లో తన బ్లాక్-ఎ ఆఫీస్ బిల్డింగ్ కోసం ప్రముఖ గ్లోబల్ కార్పొరేషన్ల నుంచి 100శాతం లీజు విధానంలో పొందింది.నేడు ఐటిపిహెచ్ బ్లాక్ ఎ ప్రారంభం సందర్భంగా ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్‌లో 40 మెగావాట్ల డేటా సెంటర్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ ఐటి ఈ అండ్‌సి డిపార్ట్‌మెంట్ చీఫ్ రిలేషన్స్ మేనేజ్‌మెంట్ మనోహర్ ఖైతాని, సినియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ,సిఎల్ఐ మరియు సిఎల్ఐఎన్‌టి చైర్మన్,సిఎల్ఐ ఇండియ సిఈవో ,సిఎల్ఐఎన్‌టి సిఈఓ సంజీవ్ దాస్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణాన్ని కాపాడుకుంటూ పచ్చదనాన్ని పరిరక్షించుకోవాలి

చిక్కడపల్లి సెప్టెంబరు 21 ప్రభాతవార్త: యువత పర్యావరణాన్ని కాపాడుకుంటూ పచ్చదనాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరంఉందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాల డైరెక్టర్ రిషికాంత్ వివరించారు. బాగ్‌లింగం పల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ 1, 2,3 ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఆకట్టుకుంటున్న మహాలింగాపురం భారీ వినాయకుని మండపం


మహాలింగాపురంలో శ్రీ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుని మండపం

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలో శ్రీ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుని మండపం అందరిని ఆకట్టుకుంటోంది. భారీ సెట్టింగ్‌తో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ గణేష్ మండపం చూసిన అందరిని అబ్బుర పరుస్తోంది. మండపానికి తగినట్లు పెద్ద ఎత్తున పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. ప్రతి రోజు వందల సంఖ్యలో భక్తులు గణనాథుని దర్శించుకుంటున్నారు. భారీ వ్యయంతో చేపట్టిన ఈ భారీ మండపంపై అందరు ప్రశంసలు కురిపిస్తున్నారు. సమీప గ్రామాల నుంచి మండపం చూసేందుకు తరలి వస్తున్నారు.

## సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం

**-రూ.11లక్షలతో అండర్ డ్రైనేజీ నిర్మాణం**


ఆచారి సమక్షంలో అండర్‌డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న రాంపాల్‌నాయక్, దుర్గయ్య, శ్రీకాంత్‌సింగ్

**ఆమనగల్లు, సెప్టెంబర్21, ప్రభాతవార్త:**
ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి సత్వరమే చొరవ చూపాలని జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి సూచించారు. అన్ని వార్డుల అభివృద్ధికి పాటుపడాలని అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులు చేయాలని ఆయన కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీలోని 6వవార్డులో గురువారం 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 11లక్షలతో నిర్మిస్తున్న అండర్ డ్రైనేజి పనుల ప్రారంభోత్సవానికి ఆచారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, స్థానిక కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్‌లు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో అండర్‌డ్రైనేజీ, సీసీ రోడ్లు వేగవంతంగా జరుగుతున్నాయని చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు తెలిపారు. దశల వారీగా అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గోరటి నర్సింహ్మా, కోఆప్షన్‌మెంబర్లు గజ్జె యాదమ్మ, మేడిశెట్టి శ్రీధర్, పాష, కాలనీవాసులు గుజ్జరి శ్రీను, తోట యాదయ్య, గజ్జె బాలకృష్ణ, పాతకోట శ్రీశైలం, పాతకోట వెంకటేశ్, లక్ష్మణ్‌సింగ్, పెరికోటి కోటేశ్, సంకోజు శ్రీశైలం, పల్లె బాలయ్య, సత్యం సింగ్ తదితరులు ఉన్నారు.

## గణేశ్ నవరాత్రి ఉత్సవాలు..అన్నదానాలు


ఘట్‌కేసర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో శ్రీగణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం పలు చోట్ల గణనాధునికి నిర్వహకులు, భక్తులు భక్తి, శ్రద్ధలతో పూజలు చేసి నైవేధ్యం సమర్పించారు. పట్టణంలోని పలు వినాయక మండపాల ఆవరణలో నిర్వహకులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పెట్రోల్ బంకు సమీపంలో జేసీబీ, ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతియేటా వినాయక ఉత్సవాలను నిర్వహిస్తూ అన్నదానం చేస్తున్నారు. గురువారం నిర్వహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఘట్‌కేసర్ మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు విచ్చేసి గణనాధునికి ప్రత్యేక పూజలు చేయగా శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా వైఎస్‌చైర్మన్, కౌన్సిలర్లు అన్నం వడి ంచి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, బేతాల నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్, పోత్కని మల్లికార్జున్‌రాజు, పల్లె విజయ్‌గౌడ్, లంబ యాదగిరి, ఉపేందర్, సురేశ్‌యాదవ్, దేశం ప్రభాకర్‌గౌడ్, కిషోర్‌యాదవ్, వెంకటేశ్, అశోక్, వంశీ, జేసీబీ, ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### మహేశ్వరం నియోజకవర్గం ప్రజలారా మంత్రి మాట నమ్మి మోసపోవద్దు

**- డబుల్ బెడ్ రూం కార్యక్రమానికి రమ్మని చెప్పి చైర్మన్‌ను అరెస్టు చేయించారు**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :**
మహేశ్వరం నియోజకవర్గంలోని మన్నాన్పల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఫేస్ 1,2 ఇనాగ్రేషన్ కార్యక్రమానికి, డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి రమ్మని మహేశ్వరం మండలం ఎమ్మార్వో ఇన్విటేషన్ చరవాణి ద్వార అందించారని, కానీ కార్యక్రమానికి తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ వెళ్లగా ఎక్కడ స్థానికులకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వమని సభాముఖంగా అడుగు తామని భయంతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని పోలీసు బలగాన్ని ఉపయోగించి అరెస్టు చేయించారని ఇదెక్కడి దుర్మార్గం మహేశ్వం నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి రమ్మని చెప్పి మరి వచ్చిన వారిని అరెసుట చేపిస్తారా ఇదేనా ప్రజాస్వామ్యం మంత్రి డబుల్ బెడ్రూంలు స్థానికులకు ఇవ్వకుండా పక్క నియో జకవర్గం వాళ్లకు ఇస్తున్నారని ప్రజలకు ఎక్కడ ఈ విషయాన్ని తీసుకెళ్తామన్న భయంతో అడుగడుగునన పోలీసులను పెట్టి అరెస్టుల పర్వం నిర్వహిస్తున్నారు. వందలాది మంది బీజేపీ నాయకులను కార్యకర్తలను నేడు అరెస్టు చేసి కందుకూరు పోలీస్‌స్టేషన్ తరలించడం దుర్మార్గమైన చర్య స్థానికుల కండ్లల్లో దుమ్ము కొట్టి పక్క నియో జకవర్గంలో కేటాయయించడం ఎంత వరకు సమంజసమని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అక్కడికి వచ్చి వారిని అడుగడుగున బీఆర్ఎస్ కార్యకర్తలు పేద ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం చేశారని వారు గేటు ముందు నిలబడి ఆందోళన చేస్తున్న వారిని ఎక్కడికక్కడ మీకు డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని మాయమాటలు చెప్పి మభ్య పెడుతున్నారని చైర్మన్ తెలిపారు.

## కొండా బాపూజీకి ఘన నివాళి

**ఆమనగల్లు, సెప్టెంబర్21, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని గురువారం స్థానిక పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు ఘనంగా జరుపుకున్నారు. వర్ధంతిని పురష్కరించుకుని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాపూజీకి అనుకూలంగా నినాదాలు చేశారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. తొలి విడత తెలంగాణ ఉద్యమంలో బాపూజీ సేవలు మరవలేనివని వారు కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, గాజుల శ్రీను, అవ్వారి శివలింగం, పాలాది శ్రీనివాస్, ఎంగలి బాలకృష్ణ, అప్పం శ్రీనివాస్, మామిడిశెట్టి రవి, గంజి సత్యం, పున్న వెంకటేశ్, అవ్వారి పాండు, మస్న మురళీధర్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.


ఆమనగల్లులో లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పిస్తున్న పద్మశాలీలు

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అన్నదానం



**శంషాబాద్ సెప్టెంబర్21,ప్రభాతవార్త :**
అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో శంషాబాద్ మండల జడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్,ఆలయ చైర్మన్ వినోద్ బాబు ,ఈవో రామశర్మ, ధర్మకర్తలు సందనవెల్లి శ్రీనివాస్,గుండాల లావణ్య విశ్వనాథం,నీరటి కృష్ణ ముదిరాజ్,అశోక్ ముదిరాజ్,మాలతి పాక్స్ డైరెక్టర్ హీరేకర్ శివాజీ,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నీరటి శేఖర్ ముదిరాజ్,మాజీ ఉప సర్పంచ్ బురుకుంట గోపాల్,తదితరులు పాల్గొన్నారు.ఇకపై ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్వహించినట్లు తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి కెసిఆర్ కానుక



కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**నందిగామ సెప్టెంబర్21,ప్రభాతావర్త :**
పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్‌లు కెసిఆర్ కానుక అని షాద్‌నగర్ వై.అంజయ్య యాదవ్ అన్నారు.నందిగామ మండల కేంద్రంలో హైస్కూల్ సమావేశ మందిరంలో గురువారం 46 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,ఎంపిపి ఎం.ప్రియాంక ,ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,సర్పంచ్‌లు జిల్లెల వెంకట్ రెడ్డి,జెట్టావత్ రాజు నాయక్,ఎంపిటిసి రమావత్ రాజు నాయక్,మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్,నందిగామ,చేగూరు సింగిల్ విండో చైర్మన్లు తోట రాజ్ గోపాల్,జి.అశోక్,బిఆర్ఎస్ నాయకులు కాట్నం శ్రీశైలం,గోపాల్ రెడ్డి, లబ్ధిదారులు జెట్టావత్ ఐశ్వర్య,బుజ్జి,పాత్లవత్ బుజ్జి,ఆయా శాఖల అధికారులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి సెప్టెంబర్21,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన బొడ్డే జంగమ్మ అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగఢ సానుభూతి తెలిపుతూ 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్ గౌడ్,వార్డు సభ్యులు నరేందర్ గౌడ్,బొడ్డే కిషన్ ఏదుల శంకర్,శ్రీను భరత్ రెడ్డి,వరుణ్ రాజు,మహేష్,జనార్ధన్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి కలశాలు ద్వారా జలాల్ పంపిణీ



**తలకొండపల్లి సెప్టెంబర్21,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని గ్రామాలకు గురువారం కలుషాల ద్వారా జలాలను డిపిఓ శ్రీనివాస్ రెడ్డి ,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇటీవల పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా జలాలను పంపిణీ చేయడంతో ఆ నీటిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామదేవతలకు అభిషేకం చేసిన ఆశీర్వదించాలని కోరుతూ ఆ నీటిని కలుశాల ద్వారా గ్రామపంచాయతీలకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ దేవతల ఆశీర్వాదం పొందాలని జడ్పిటిసి వెంకటేష్ కోరారు.అనంతరం తలకొండపల్లి మండల కేంద్రంలోని స్మశానవాటిక,పల్లె ప్రకృతి వనం,నాటిన మొక్కలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, ఎంపిడివో శ్రీకాంత్,ఎంపివో రఘు,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు జోగు రమేష్,నాయకులు ఒరుగంటి వెంకటరెడ్డి,ఆయా శాకల అధికారులు,పాల్గొన్నారు.

## నేడు సర్వసభ సమావేశం

**మాడ్గుల,సెప్గెంబర్21,ప్రభాతవార్త:**-మాడ్గుల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాఘవులు తెలిపారు.ఈ సమావేశం ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తునట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరువుతున్నట్లు ఆయన తెలిపారు.అధికారులు విదిగా ప్రగతి నివేదికలు తీసుకుని హాజరు కావాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**తలకొండపల్లి సెప్టెంబర్21,ప్రభాతార్త :**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటపూర్,దేవుని పడకల్,చీపునుంతల ,గడ్డమీది తండా,వెంకటాపూర్ ,వెల్జాల్,పడకల్ గ్రామాలకు చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గుజ్జల మహేష్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేదల ప్రజలు సంక్షేమ పథకాలు అందాలి అంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.విజయభేరి సభతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటి పథకాలు ప్రకటించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు రవికాంత్ గౌడ్ ,వెంటపూర్ వార్డు మెంబర్ వెంకటయ్య,సీనియర్ నాయకులు శ్రీశైలం గౌడ్, తిరుపతి,యూత్ కాంగ్రెస్ నాయకులు కాటిక నరేష్,యూత వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్ గౌడ్,యువజన నాయులు గోపి శివరాజ్,సాయినాథ్,వెంకటేష్,జహంగీర్,సురేష్,నాగరాజు,నవీన్,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళలు కార్యకర్తలు,పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

# చంద్రబాబు అక్రమ అరెస్టుతో జగన్ పైశాచిక ఆనందం

**-పోలీసులకు వైఎస్సార్ కండువాలు ఒక్కటే తక్కువ**
**-టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నర్సింలు ఆగ్రహం**



దీక్ష చేస్తున్న టీడీపీ నాయకులు

**కొత్తూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం కొత్తూర్ మండలం విజయలక్ష్మి ఇండస్ట్రియల్ వద్ద టీడీపీ ఆందోళన, నిరసన మౌనదీక్ష చేపట్టారు. నగర పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగుదేశం పార్టీ, ఎన్‌టీఆర్, చంద్రబాబు అభిమానులు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోడికత్తి కేసు, బాబాయిపై గొడ్డలి వేటు, దొంగ ఓట్ల బాగోతాన్ని దారి తప్పించడంతో పాటు పైశాచిక ఆనందం కోసమే జగన్ కుట్రతో చంద్రబాబును అరెస్టు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన వారికి అభివృద్ధి అంటే ఏమి తెలుస్తుందని ప్రశ్నించారు. తండ్రి అధికారంతో క్విడ్‌ప్రోకో ద్వారా వేల కోట్లు దోచేసుకుని,దాచేసి వాటిని కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన జగన్ ఒక్కసారి అంటూ అధికారంలోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారన్నారు. నాలుగున్నరేళ్లలో ఎక్కడా అభివృద్ధి లేదని, కొత్తగా వచ్చిన పరిశ్రమ అనేది లేదన్నారు. ఉన్న పరిశ్రమలు వెళ్లి పోతున్నాయన్నారు. నైపుణ్య శిక్షణ ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబుపై కక్షగట్టారన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి 10రోజులు ముగుస్తున్నా ఎక్కడా అవినీతి ఆధారాలు చూపలేదన్నారు. ప్రభుత్వంలో అధికారులు తీసుకునే నిర్ణయాలకు చంద్రబాబుకు మరక అంటించి అరెస్టు చేశారన్నారు. తాను దొంగగా ముద్రవేసుకుని ఇతరులను అదే తరహాలో చూపే ప్రయత్నమే చంద్రబాబు అరెస్టు అన్నారు. చంద్రబాబు అరెస్టుతో వైసీపీ తాత్కాలికంగా సంబరపడుతుందని, భవిష్యత్తులో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పోలీసులకు ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సా ఆర్‌సీపీ కండువాలు తక్కువని వారి తీరుపై ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో కొత్తూర్, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జిల్లెల బాల్‌రెడ్డి, పి.రాజశేఖర్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లెల బాల్‌రెడ్డి, పి.రాజశేఖర్‌రెడ్డి, గణేష్‌గౌడ్, లింగం, రమేష్, అంజయ్య, ఆనంద్, బాబునాయక్, నర్సింలు, క్రిష్ణయ్య, కమ్మరి యాదగిరిచారి, ఎండీ నవాబ్, నర్సింలు, రాంరెడ్డి, క్రిష్ణయ్య, మహిపాల్‌రెడ్డి, శ్రీను, అంజయ్య, రమేష్, అంతయ్య, శంకరయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి: కాళ్ల పాండు



నిరసన కార్యక్రమాలను చేపడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు

**యాచారం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గురువారం ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ ఇంచార్జిలు, కోఇంచార్జిలు, భాద్యులంతా కలిసి సాగర్ హైవేపై రోడ్ల దిగ్బంధనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కాళ్ల పాండు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ, 59 ఉపకులాలకు సంబంధించిన ఎబిసిడి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత మాదిగలను మోసం చేసిందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించని పక్షంలో బిజెపికి రానున్న ఎన్నికల్లో మాదిగ, ఉప కులాలు ఓటుతో గుణపాఠం చెబుతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శివకృష్ణ, మూలి మహేష్, సిద్దాపురం శ్రీకాంత్, వివిధ మండలాల్లోని గ్రామాలకు చెందిన మాదిగ, ఉపకులాల నాయకులు పాల్గొన్నారు.

## అందరూ సహకరిస్తేనే మున్సిపాలిటీ అభివృద్ధి

**కొత్తూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
కొత్తూర్ మున్సిపాలిటీలో విశాలమైన రోడ్ల ఏర్పాటుకు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు.గురువారం కొత్తూర్ మున్సిపాలిటీలో రెండవ వార్డు కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్, 3వవార్డు కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.4కోట్ల65లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కొత్తూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో కొత్తూర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. తిమ్మాపూర్‌లోని వార్డులను సందర్శించి వార్డులు అభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరు తమవంతుగా సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్స్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్ధన్‌రెడ్డి, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, పార్టీ సీనియర్ నాయకులు మహేష్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, బీసీసెల్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మున్సిపాలిటీ ఎస్సీసెల్ అధ్యక్షులు జంగగళ్ల శివకుమార్, శ్రీనుచారి, బాల్‌రాజ్, లక్ష్మయ్య, శ్రావణ్,నరసింహ్మారెడ్డి, గణేష్, భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మేడిపల్లి నక్కర్త చెరువులో ఉచిత చేప పిల్లల విడుదల



ఊర చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న దృశ్యం

**యాచారం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసే ఉచిత చేప పిల్లలను గురువారం ఊర చెరువులో పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి కానమోని గణేష్‌లు వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కనమోని సత్యనారాయణ, పలమోని నాగరాజు, జిలమోని బుగ్గయ్య, పలమొని జంగయ్య, జక్కత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేద విద్యార్థుల చదువులకు అండగా బిఎన్ఆర్ ట్రస్టు: చంద్రశేఖర్‌రెడ్డి



ఆర్‌టిసి అధికారులతో మాట్లాడుతున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి

**యాచారం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం బిఎన్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 200 మంది పేద విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌ల రుసుమును గురువారం తన కార్యాలయంలో ఆర్‌టిసి అధికారులకు అందజేశారు. ఈ ఏడాది మొదటి విడతగా జూలై మాసంలో 1000 మంది బస్‌పాస్‌లు అందజేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరో 200 మంది విద్యార్థులు మిగిలిపోయిన విషయాన్ని ఆర్‌టిసి అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన శేఖర్‌రెడ్డి వెంటనే సదరు విద్యార్థుల కోసం నేటి నుండే బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ల జంగయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంగళ్ల జోగిరెడ్డి, ఆర్‌టిసి అధికారి బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుశిక్షణ పూర్తి..మిషన్లు అందజేత

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 4వ వార్డులోని మైసమ్మ గుట్టకాలనీలో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మిషిన్లు అందజేశారు. రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పనా, శిక్షణనైపుణ్యతాభివృద్ధి శాఖల మంత్రి చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ ంలోని అన్ని మున్సిపాలిటీలలో మహిళలు స్వయం ఉపాధి పొందడానికి కుట్టుశిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి కుట్టు యంత్రాలను అంది స్తున్నారు. మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా మిషన్లు పంపిణీ చేయగా రెండోవిడత శిక్షణ పొందిన 30 మంది మహిళలకు గురువారం మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్‌లు కుట్టుమిషన్లు అందించారు. మున్సిపాలిటీ పరిధిలో మరొక చోట శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి మహిళలకు కుట్టుశిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు మంత్రి మల్లారెడ్డి నిర్ణయించారని వారు తెలిపారు.

## బోడంపహాడ్ గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలి



డిపో మేనేజర్ ఉషాకు వినతి పత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

**షాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామానికి ఉదయం, సాయంత్రం బస్సు వస్తున్నా, మధ్యాహ్నం బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఎస్పీ మండల అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు. గురువారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషాను కలిసి వినతి పత్రం అందజేశారు. డిపో మేనేజర్ స్పందిస్తూ బోడంపహాడ్ గ్రామానికి బస్సు నడిపే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు బీఎస్పీ నాయకుడు శ్రీనివాస్ ఉన్నారు.

## వాడవాడల పూజలందుకుంటున్న గణనాథులు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**షాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
వినాయక చవితి నవరాత్రులో భాగంగా షాబాద్ మండలంలో వాడవాడలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.విఘ్నలు తొలగించాలంటూ ఆయా గ్రామాల్లోని యువకులు గురువారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. షాబాద్ గోల్డ్‌ఫేస్ కాలనీలో లడ్డును రూ.56వేలకు ప్రభాకర్‌గౌడ్, లింగంగౌడ్, రాజు, మనోహర్‌లు సిండికేట్‌గా ఏర్పడి దక్కించుకున్నారు. సంకేపల్లిగూడలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేశంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్

**-ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**కడ్తాల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో ముద్విన్ గ్రామానికి చెందిన 30 మంది కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఉనికిని కాపాడుకోవడానికి బిజెపి, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, సర్పంచ్‌లు యాదయ్య, సులోచన సాయిలు,రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు జంగయ్య యాదవ్, ఉపసర్పంచ్ వినోద్‌కుమార్, నాయకులు చంద్రమౌళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**ఆమనగల్లు, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** గణేశ్ నవరాత్రి ఉత్సవాల భాగంగా చివరిరోజు నిర్వహించే నిమజ్జన కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లను మున్సిపాలిటీ పాలకవర్గం చురుకుగా ఏర్పాట్లను చేస్తుంది. సురసముద్రం చెరువు వద్ద గురువారం చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు నిమ్మజన ఘాట్ ఏర్పాట్లను పరిశీలించారు. చెరువు కట్ట వద్ద ఉన్న కట్టమైసమ్మ దేవాలయం సమీపంలో నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. చెరువుకట్టమీద విద్యుత్ తాత్కాలిక స్థంభాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సురసముద్రం చెరువు నిండు కుండలా నీటితో నిండిఉంది. నిమజ్జనానికి అనువుగా ఉండడంతో ఈసారి కూడా భారీగా గణనాథులు ఈచెరువులోకి వచ్చే అవకాశాలు ఉండడంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రేన్‌లు, త్రాగునీరు. విద్యుత్, బందోబస్తు వంటి చర్యలు తీసుకుంటున్నారు.



చిన్నారుల నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య,

# జై బోలో గణేష్ మహారాజ్‌కీ జై

**-భక్తిశ్రద్ధలతో పూజలందుకుంటున్న గణపయ్య**



తాటిగడ్డ తండాలో వినాయకునికి పూజలు చేస్తున్న లక్ష్మణ్ నాయక్ కుటుంబ సభ్యులు

**నందిగామ సెప్టెంబర్21,ప్రభాతవార్త :**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుతీరిన గణనాథులు నిత్యం దూప దీప నైవేద్యాలతో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు.నందిగామ మండలం తాటిగడ్డ తండాలో నెలకొల్పిన వినాయకునికి బీఆర్ఎస్ నాయకుడు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,కుటుంబ సభ్యులు బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం,సాయంత్రం వేళలో నిత్యపూజలతో,భక్తి పాటలతో హోరెత్తించడంతో తండాలో,గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



మసానిగూడలో హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ కొత్తపల్లి రాములు

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండల పరిధిలోని మసానిగూడ గ్రామ పంచాయతీలో హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్డు పనులను సర్పంచ్ కొత్తపల్లి రాములు గురువారం ప్రారంభించారు. ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి ఈ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ రాములు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు అభివృద్ధికి సహకరించి గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## వినాయకుడి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలి



శంకర్‌పల్లిలోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద అన్నదానంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
సర్వ విఘ్నాలను తొలగించే వినాయకుడి కరుణ కటాక్షాలు మనందరిపై ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద 14వ వార్డు కౌన్సిలర్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్నదానంలో పాల్గొని పలువురుకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, జెడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం, మాజీ ఉప సర్పంచ్‌లు సాత ప్రవీణ్ కుమార్, దండు సంతోష్, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్, కాశెట్టి మోహన్, గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి రాధాకృష్ణ ట్రస్టు విరాళం



ఆలయ నిర్మాణానికి 100116 అందజేస్తున్న జడ్పీటిసి

**కడ్తాల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామ పంచాయతీలో ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 1,00,116లు విరాళం అందించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. మనిషి ప్రశాంతంగా ఉండాలంటే దైవచింతలను అలవాటు చేసుకోవాలని సూచించారు. మనిషి జీవితం చెడు మార్గాలకు అలవాటు కాకుండా ఉండాలంటే ఆధ్యాత్మిక చింతన తప్పనిసరి అవసరమని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, సర్పంచ్ సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి సక్రి, నాయకులు రవి, శ్రీను, కృష్ణ, అంజి, రాజా మహేష్, శ్రీకాంత్, ఛత్రు, దీననందు, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న కందుకూరు గౌడ సంఘం ప్రత్యేక సమావేశం

**-కమిటీ అధ్యక్షులు సిద్దేశ్వర్‌గౌడ్**

**కందుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
అధివారం కందుకూరు మండలంలో జరిగిన మండల గౌడ సంఘం నూతన కమిటీకి గుర్తింపు లేదని మండల గౌడసంఘం ప్రస్తుత కమిటీ అధ్యక్షులు సిద్దేశ్వర్‌గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతు మండల కమిటీకి తెలియకుండా కొంతమంది అధివారం హడావుడిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించుకొవడం జరిగిందన్నారు. ఇటీవల సర్వాయి పాపయ్యగౌడ్ విగ్రహవిష్కరణ సమయంలో మండల వ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులను కలుపుకుని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడానికి నిబందనల ప్రకారం చేస్తే బాగుంటుందని కాని మండల కమిటీకి తెలియకుండా కొంతమంది కూర్చుని నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించుకొవడం మండలంలోని గౌడ కులస్తులను అవమానించినట్లేనన్నారు. దానికోసం ఈ నెల 25 వ తేదీన మండల కేంద్రంలో మండల గౌడ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మండలంలోని సమస్త గ్రామాల గౌడకులస్తులు హజరై చర్చలు జరిగి తగునిర్ణయం తీసుకోవడానికి ఆహ్వానం పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేష్‌గౌడ్, కె దేవేందర్‌గౌడ్, ఎ దామోదర్‌గౌడ్, పి వెంకటేష్‌గౌడ్, జి శివశంకర్‌గౌడ్ఐ రాకేష్‌గౌడ్, బి సియి కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**షాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ప్రతి పల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎంతో కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ కుర్వ జయమ్మసుదర్శన్, ఉపసర్పంచ్ సామ ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పర్వేద నర్సింలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే

### -జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి


ప్రజలతో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పి,నర్సింహరెడ్డి

**కోట్‌పల్లి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు పెరుగుతుందని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి.నర్సింహ రెడ్డి అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామంలో యూత్ జోడో బూత్ జోడో డోర్‌టూ డోరు కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్, వరంగల్ యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. కాంగ్రెస్ అధినేత్రి ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి ఆర్థిక సాయం వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఆర్థిక సాయం అందివ్వడం జరుగుతుందన్నారు. కుటుంబంలో మహిళకు నెలకు రూ.2500, ఇవ్వడం జరుగుతుందని అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇంటి గ్యాస్‌కు రూ.500, వందలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పథకాలు ఆరు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల్లో ఎంతో భరోసా కల్గిందన్నారు. ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, మండల యూత్ అధ్యక్షులు అశోక్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా అనంద్, అనిల్, బీరెల్లీ గ్రామ అధ్యక్షులు ఖాజా, తలారి రాజు, శ్రీను, నర్సిములు, గ్రామ యూత్ అధ్యక్షులు సుధాకర్ నరేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ


నాగసాన్‌పల్లి గ్రామంలో మాజీ సర్పంచు మల్లారెడ్డిని పరామర్శించిన వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోట్‌పల్లి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :**
కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలో మాజీ గ్రామ సర్పంచు మల్లారెడ్డి గారి తండ్రి సంగారెడ్డి ఇటీవల కాలంలో అయన మరణించడంతో గురువారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ వెళ్ళి మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగఢ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

### -క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం
### -మండల బీసీ సెల్ అధ్యక్షుడు బుద్దారం వెంకటయ్య


బుద్దారంలో కాంగ్రెస్ నూతన కమిటి అధ్యక్ష, కార్యదర్శులు

**పెద్దేముల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:**
సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని మండల బీసీ సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకటయ్య అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం బుద్దారంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేశారు. బుద్దారం గ్రామ కమిటి అధ్యక్షుడిగా పట్లోల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు తలారి గోపాల్, కార్యదర్శి వడ్ల రాములు, కోశాధికారి కడిచెర్ల రవిందర్‌రెడ్డి, ట్రేజరర్ మంతటి అంజిలప్ప, సభ్యులుగా పి.శ్రీనివాస్ రెడ్డి, బ్యాగరి వెంకటయ్య, హరిజన్ ప్రవీన్‌కుమార్, అల్లాపురం కిష్టప్ప, గిరిజాపూర్ కిష్టప్ప, హరిజన్ అంతప్ప, లింగంపల్లి వెంకటయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుద్దారం సర్పంచ్ లక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, తట్టెపల్లి యంపిటిసి శంకర్, సీనియర్ నాయకులు డివై నర్సిములు, ఆనందచారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత పాటించాలి

### -సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

**కుల్కచర్ల సెప్టెంబర్21, ప్రభాతవార్త :**
గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) ఆద్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పుల దృష్ట్యా అనారోగ్యాల పాలు కాకుండా స్వీయ పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరు, ఉకోవాలని సూచించారు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని కొన్ని నియమాలు పాటించడం వల్ల ఎప్పుడూ ఆరోగ్యవంతులుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, చీమ మహేష్, హన్మయ్య, రజిత, లక్ష్మణ్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.


స్వచ్ఛతపై అవగాహన ర్యాలి నిర్వహిస్తున్న సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి, పంచాయతి కార్యదర్శి

# సిఎం కెసిఆర్ దత్తత గ్రామాల్లో అర్హులకు అందని గృహలక్ష్మి పథకం

### -మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్, బిజెపి నాయకుల, దరఖాస్తుదారుల ఆందోళన
### -అర్హుల ఎంపికలో అవతవకలపై పలు ఆరోపణలు
### -దరఖాస్తులు ఇవ్వండి విచారణ జరిపి పంపిస్తాం : తహసీల్దార్


మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బిజెపి నాయకులు, ధరఖాస్తుదారులు చేసుకున్న మహిళలు పలువురు ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :**
సిఎం కెసిఆర్ దత్తత గ్రామాల్లో గృహలక్ష్మి పథకం అర్హులకు అందకుండ పోతుందని, ఇళ్లు, ఆస్తులు, అంతస్థులు ఉన్న వారికి గృహలక్ష్మి పథకంను కట్టబెడుతున్నారని అవతవకలు జరుగుతున్నట్లు, సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్, బిజెపి నాయకులు, పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్, బిజెపి నాయకులు, గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తులు చేసుకున్న మహిళలు పాల్గొని ధర్నా చేసి కార్యాలయం ముందు బైఠాయించి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగ మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కె.సుధాకర్‌నాయక్, గ్రామాల నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అర్హులైన వారికి న్యాయం చేయాలని, ధరఖాస్తులు చేసుకున్న పేదలను ఆదుకోవాలని, అర్హులను ఎంపిక చేయకుండ అనర్హులను ఎంపిక చేశారని, విచారణ సక్రమంగ జరపకుండానే గృహ లక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయంను మంజూరు చేశారని విమర్శించారు. ఇంటి పన్ను చెల్లిస్తేనే గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు మంజూరు అవుతుందని గ్రామపంచాయతీ వారు చెప్పటంతో మూడు చింతలపల్లి గ్రామపంచాయతీలో పలువురు పేదలు సుమారు రూ.500నుంచి 3వేల రూపాయల పైగా పలువురు ఇంటి పన్నులు చెల్లించినప్పటికీ గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు కాలేదని, అసలే పేదలుగ ఉన్న తమను ఆర్థికంగ ఇబ్బందులకు గురిచేశారని అన్యాయం చేశారని, ఇరుకుగ ఉన్న ఇళ్లు కూడ బాగులేవని, పేదలను పక్కన బెట్టి ఆర్థికంగ ఉన్న ధనవంతులకు కూడ గృహలక్ష్మి పథకంను మంజూరు చేశారని, సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు పేర్కొన్నారు. విచారణ జరిపిన వారిపై తగు చర్యలు తీసుకుని ధరఖాస్తులు చేసుకున్న వారివి పరిశీలించి అసలైన అర్హులను ఎంపిక చేయాలని వారు తహసీల్దార్ వాణిరెడ్డిని కోరారు. సిఎం కెసిఆర్ దత్తత గ్రామాలుగ ఉన్న మూడుచింతలపల్లి, కేశవరం, లక్ష్మాపూర్ గ్రామాల్లో, మరి కొన్ని గ్రామాల్లో సైతం చాలా మంది అర్హులకు గృహ లక్ష్మి పథకం అందలేదని, విచారణ సక్రమంగ జరగలేదని ఇదీ ఎంత వరకు సబబు అని అన్నారు. తాము గ్రామపం చాయతీ వారికి ధరఖాస్తులు అందజేశామని, అధికారులు ఇళ్ల వద్దకు విచారణకు కూడ వచ్చినట్లు ఇళ్లను శిథిలావస్థ లో ఉన్న వాటిని, ఖాళీ స్థలంను పరిశీలించి వెళ్లినా తమకు గృహలక్ష్మి మంజూరు కాలేదని పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. పైగా సిఎం కెసిఆర్ దత్తత గ్రామాలుగ ఉన్న మూడుచింత లపల్లి, కేశవరం, లక్ష్మాపూర్ గ్రామాల్లో గృహలక్ష్మి పథకం కింద పేదలకు అర్హులుగ ఉన్న వారికి అందకుండ, అధికార పార్టీ వారికి, ఆస్తులు, అంతస్థులు ఉన్నవారికి గృహలక్ష్మి పథకాల కింద ఆర్థిక సహాయంను మంజూరు చేయటం దారుణమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద ధరఖాస్తులు చేసుకున్న పేదలుగ ఉన్న వారిని అర్హులను ఎంపిక చేయకుండ గృహలక్ష్మి పథకంను పక్కదారి పట్టిస్తున్నారని వారు విమర్శించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సమాచారం అందుకున్న శామీర్‌పేట పోలీసులు వచ్చి తహసీల్దార్ కార్యాలయం ముందు డోర్‌కు ముందే ధర్నాను చేయ వద్దని, పక్కనే చేసుకోవాలని సమస్యను తహసీల్దార్‌కు నాయకులు వెళ్లి వివరిస్తే బాగుంటుందని అన్నారు. సమస్యను పోలీసులకు తెలుపటంతో పోలీసులు తహసీ ల్దార్‌కు వివరించటంతో దీనికి తహసీల్దార్ వాణిరెడ్డి ధర్నా చేస్తున్న వారి వద్దకు వచ్చి సమస్యను విన్నారు. దీనికి తహసీల్దార్ వాణిరెడ్డి స్పందించి మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో, కలెక్టరేట్‌లో ధరఖాస్తులు చేసుకున్న వారి ధరఖాస్తులను బిల్‌కలెక్టర్లతో విచారణ చేయించామని, రెవెన్యూ సిబ్బంది సూపర్‌వైజింగ్ చేశారని అన్నారు. గ్రామపంచాయతీల్లో చేసుకున్న వారి ధరఖాస్తులు తనకు రాలేదని, ఇంటి పన్నులు చెల్లించాలని తాము చెప్పలేదని తనకు సంబంధం లేదని ఆమె అన్నారు. అర్హులుగ ఉన్న వారు పేదలు మళ్లీ ధరఖాస్తులు చేసుకో వాలని, తమ పేర్లను రాయించాలని సిబ్బందితో కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ వాణిరెడ్డి పేర్కొనటంతో పేర్లు పలువురు మళ్లీ రాయించారు. అర్హులైన వారికి న్యాయం చేయాలని వారు కోరటం జరిగింది. ఈ దర్నా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కె.సుధాకర్ నాయక్, ఎంసిపల్లి ఉపసర్పంచు వెంకటరమణరెడ్డి, వార్డుసభ్యులు వార్డుసభ్యులు తూము వేణుగోపాల్‌రావు, రాజేంద్రప్రసాద్, యాదిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పి.బాలనర్సింహ్మా, జెర్రిపోతుల నర్సింలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


ఎంసిపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డి ఆఫీస్ నుంచి బయటకు వచ్చి ధర్నా చేస్తున్న నాయకుల, మహిళల సమస్యను వింటున్న

# బీఎస్పీ కల్వకుర్తి అభ్యర్థిగా వైవిగౌడ్?

### -30న పార్టీలో చేరికకు సర్వం సిద్ధం
### -ఆర్ఎస్పీ సమక్షంలో జాయినింగ్
### -మారనున్న రాజకీయ సమీకరణలు



**మాడ్గుల, సెప్టెంబర్21, ప్రభాతవార్త:-**
కల్వకుర్తి బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలంగాణ పంచాయితీరాజ్ రాష్ట్ర కార్యదర్శి, లైన్స్‌క్లబ్ ఆఫ్ ఆమన్‌గల్లు అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ ప్రకటించనున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 30న వెంకటేశ్వర్లుగౌడ్ బహుజన సమాజ్ పార్టీలో చేరిన రోజునే ఆయన అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆయన ఇప్పటికే ఆ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈ నెల 30న ఆమన్‌గల్లులో సమావేశం నిర్వహించి పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తుంది. చేరికకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సమీక్షంలో జాయింగ్ ఉన్నట్లు సమాచారం. అయితే వెంకటేశ్వర్లుగౌడ్ కల్వకుర్తి నియోజక వర్గంలో దశబ్దాలకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి ప్రియశిష్యుడిగా గుర్తింపు ఉంది. 1995లో మాడ్గుల జడ్పీటిసి అభ్యర్థిగా ఇప్పటి కల్వకుర్తి శాసన సభ్యులు జైపాల్ యాదవ్ మద్దతుగా జైపాల్‌రెడ్డి సూచన మేరకు పోటి నుండి తప్పుకున్నారు. తదనంతరం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తన సోంత గ్రామంలో తన భార్య స్వరూపను సర్పంచ్‌గా గెలుపొందారు. ఆయన రెండు సార్లు గెలుపొంది 15 సంవత్సరాలు గ్రామనికి సేవలు అందించారు. చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. ఆమన్‌గల్లు బ్లాక్ కాంగ్రెస్, మాడ్గుల మండల అధ్యక్షులుగా పని చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ గాలీ వీస్తున్న, కల్వకుర్తి శాసన సభ్యులుగా జైపాల్‌యాదవ్ సమయం లోను ఆయన అధ్యక్షులు ఉన్నప్పుడే మాడ్గుల మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ పీట్టాలు దక్కిచుకున్నారు. దీంతో ఆయనకు మండలంలో బడుగు, బలహీన వర్గల లో మంచి పట్టున నాయకుడిగా గుర్తింపు ఉంది. మండలంలో యువత ఇప్పటికే బహుజన సమాజ్ పార్టీ వైపు చూస్తున్న తరుణంలో బలమైన నాయకుడు వెంకటేశ్వర్లగౌడ్ రావడంలో రాజకీయ సమీకరణలు మారి కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బనని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.

# మన్సన్‌పల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ

**మహేశ్వరం, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :**
మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మన్సన్‌పల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ, కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరయ్యారు. జడ్పీ ఛైర్ పర్సన్ అనితరెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, దయనంద్ గుప్త, యోగ్గే మల్లేషం, కలెక్టర్ హరీష్‌లతో కలిసి లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్ రూంలు పొందిన వారికి సంబంధిత పత్రాలు, తాళాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లను 9700 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించామని అన్నారు. ఎవరికి ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా అత్యంత పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. మానవ రహితంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా పూర్తి పాదర్శకంగా పార్టీలు, కుల, మతాలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం జరిగిందన్నారు. గూడు లేని పేదలను పక్కాగా గుర్తించి డ్రాకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకున్న, దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుండటంతో ఉనికి కోల్పోతున్నామని, ప్రజల్లో అపోహాలు సృష్టిస్తున్నారని మంత్రి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు, అదేవిధంగా జాగా ఉన్న వారికి ఇళ్లు కట్టుకోవడానికి 3 లక్షలు గృహా లక్ష్మీ పథకం కింద మంజూరు చేస్తామన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, కేసీఆర్ వెన్నంటే ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బీఆర్ఎస్ సీ సెల్ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, మన్సాన్‌పల్లి సర్పంచి అరుణరమేష్, ఉప సర్పంచి నర్సింహ్మాయాదవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సునితా అధ్యానాయక్, తుక్కుగూడ వైస్ ఛైర్మన్ భవానీ వెంకట్‌రెడ్డి, మహేశ్వరం సింగిల్ విండో ఛైర్మన్ పాండు యాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజు నాయక్, మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఎస్.ఆనందం, బీఆర్ఎస్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, ఈశ్వర్ నాయక్, సీతారాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేస్తున్న మంత్రి, తదితరులు

# పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి


దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :**
ప్రస్తుత ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నారేందర్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గత 29 ఏళ్లగా జరుగుతున్న వర్గీకరణ పోరాటాన్ని మోడీ గుర్తించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగ, ఉప కులాలకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు అందుతాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార సభల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మోహం చాటేస్తున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల సందర్భంగా నరేంద్రమోడీ 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని దీనికి గాను అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీక్షకు మద్దతు తెలిపిన వారిలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుక్క ఆశోక్ మాదిగ, రాష్ట్ర కోశాధికారి మాంకాల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు మచ్చ రమేష్ మాదిగ, వేర్పుల మహేష్ మాదిగ, మిర్యాల బాలకృష్ణ మాదిగ, వేర్పుల మహేందర్ మాదిగ, ముతేష్ మాదిగ, సారయ్య మాదిగ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు రూ.26 వేలు జీతం ఇవ్వాలి

### -11వ రోజుకు చేరిన సమ్మె..మానవహారంతో నిరసన

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు చేపట్టిన నిరవధికసమ్మె గురువారంతో 11వ రోజులకు చేరుకుంది. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షురాలు సుచిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, టీపీసీసీ మాజీ కార్యర్శి కట్టా జనార్ద న్‌రెడ్డి, నాయకులు వచ్చి సమ్మె చేస్తున్న అంగన్‌వాటీ టీచర్లకు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. మానవహారంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ మంత్రి మల్లారె డ్డి అంగన్‌వాడీల సమస్యలను పట్టించుకోవడం లేదని అధికారులు మాత్రం వారికి అదనంగా ఎన్నికల విధులు అప్పగిస్తున్నారని విమరి ్శంచారు. అంగన్‌వాటీ టీచర్లు ఏళ్ల తరబడి పిల్లలు, గర్భిణీలకు సేవలందిస్తున్నారని కనీసం వారికి ఉద్యోగ భద్రత లేదని, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కూడా లేదన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, రావుల శ్రీకాంత్, శివకుమార్‌నాయక్, గుండె నరేశ్, అనిల్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించిన మానవహారంలో పాల్గొన్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన బీసీ మహిళా సంఘం


అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన బీసీ మహిళా సంఘం నేతలు

**తాండూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:**
గత పదిరోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమ్మెకు తాండూరు బీసీ మహిళా సంఘం మద్దతు తెలిపింది. రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సయ్యద్ షకూర్‌తో పాటు బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, ఉపాధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు గురువారం మద్దతు తెలిపారు. సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడోద్దని, వారికి బీసీ సంఘం సంపూర్ణమద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యరకమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అన్నోజిగూడలో అన్నదాన కార్యక్రమానికి హాజరైన చైర్మన్


అన్నోజిగూడలో శివ యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో శివ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, నాయకులు బి. రాజేశ్వర్ రెడ్డి, కేఎం. రెడ్డి, జితేందర్ నాయక్, శివ యూత్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్ యాదవ్, సూర్య, సాయి, రవీందర్, గోపాల కృష్ణ, విఘ్నేశ్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద చిన్నారులకు క్విజ్ పోటీలు


క్విజ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

**తాండూరు టౌన్ సెప్టెంబర్21, ప్రభాతవార్త :**
తాండూరు పట్టణంలో చింతామణి గణేష్ ,భగత్ సింగ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద చిన్నారులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు భగత్ సింగ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...హైందవ సంస్కృతిపై ధర్మ పట్ల, దేశం పట్ల అవగాహన కల్పించే మన హిందూ చిన్నారులకు క్విజ్ పోటీలను నిర్వహించామని తెలిపారు.

## ప్రమాదాలపై ట్రాఫిక్ ఏసీపీ ఆరా

**ఆమనగల్లు, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు వద్ద జరుగుతున్న ప్రమాదాలపై ట్రాఫిక్ అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదాలకు కారణాన్ని తెలుసుకోవడానికి ప్రమాద ఘటన స్థలాలను గురువారం పరిశీలించారు. శంషాబాద్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి, షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్సై రవీంద్రనాయక్, స్థానిక ఎస్సై బలరాంనాయక్, జాతీయ రహదారి హైవే ఏఈ గంగాధర్‌లు కాటన్ మిల్లు వద్ద జరుగుతున్న ప్రమాదాల స్థలాలన్ని పరిశీలించారు. కాటన్ మిల్లు మేనేజర్ నారాయణతో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం సురసముద్రం చెరువు వద్ద నిమజ్జన స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలతో మాట్లాడి నిమజ్జన కార్యక్రమంపై చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. చెరువు కట్ట మీదకు వచ్చే వాహనాల మళ్ళింపుల గురించి సూచించారు. ప్రమాదాలు జరగకుండా పలు చర్యలు చేపట్టాలన్నారు.


కాటన్ మిల్లులో మేనేజర్‌తో మాట్లాడుతున్న ట్రాఫిక్ అధికారులు ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి